

అటవీ సమీప ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల సంచారం పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అటవీ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం రాత్రి శ్రీవారి మెట్టు మార్గంలో 11 ఏనుగుల గుంపు సంచరించింది. పంప్ హౌస్ వద్ద గల పంటపొలాలలో పడి, పంటలను నాశనం చేసాయి. ఈ ఘటనపై అధికారులకు పవన్ కళ్యాణ్ పలు కీలక సూచనలు చేసారు. ఏనుగులు సంచరిస్తున్న ప్రాంతంలో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాల్లో వాట్సప్ గ్రూప్స్ క్రియేట్ చేసి, అందులో సమాచారం అందించాలని అధికారులకు తెలియజేశారు. ఏనుగులు గ్రామాల్లోకి రాకుండా, అటవీ ప్రాంతాల్లోకి వెళ్లేట్టు చర్యలు తీసుకోవాలని, అటవీ సమీప ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు అటవీశాఖ అధికారులు పెట్రోలింగ్ నిర్వహించాలని తెలియ జేశారు.

బాబ్బాబు.. 'బంగారు' కదూ..!



- 'పి4' వ్యథ.. దత్తతకు 'విముఖత'
- 'బంగారు కుటుంబాల'పై నీలినీడలు
- ఒక్కరూ ముందుకురాని వైనం
- అధికార యంత్రాంగానికి 'సవాల్'



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'పి4' పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్‌షిప్ తిరుపతి జిల్లాలో ప్రహసనంగా మారింది.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సభలోనే ఇద్దరు ముగ్గురిని బలవంతంగా తీసుకొచ్చి కూర్చోబెట్టినట్లు కనిపించింది.. ఆ తరువాత జరుగుతున్న సభల్లో అధికార యంత్రాంగానికి 'పి4 దత్తత' కంఠశోషగా మారింది. ఒక్కరంటే ఒక్కరూ ముందుకొచ్చిన పరిస్థితి లేదు. దీంతో 'బంగారు కుటుంబాల' దత్తతపై నీలినీడలు కనిపిస్తున్నాయి. 'కార్పొరేట్స్' నుంచి ఎవరూ ముందుకు రాకపోవడంతో అధికారులపై ఆ భారం పడనుంది. చివరకు ఉపాధ్యాయులకు, సచివాలయ ఉద్యోగులకూ టార్గెట్లు తప్పేలా లేవు. తాజాగా తిరుపతిలో జరిగిన ఓ సభలో ఓ కాంట్రాక్టర్ దత్తత తీసుకోడానికి ముందుకొచ్చి అంతో ఇంతో డబ్బు ఇవ్వాలని చూశారు. అలాకాదు, 'ఆ బంగారు కుటుంబాల బాధ్యత మొత్తం తీసుకోవాలి' అని ఉన్నతాధికారులు చెప్పడంతో అంతే వెనక్కి తిరిగి చూడకుండా వెళ్లిపోయాడు.

తిరుపతి కార్పొరేషన్ పరిధిలో 6,372 మందిని గుర్తించారు. అయితే కార్పొరేట్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో, జిల్లా అధికారులు, గెజిటెడ్ హోదా కలిగిన వారు, తిరుపతి నగర పాలక సంస్థ, తుడా, కలెక్టరేట్ ఇలా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత అప్పగించింది. ప్రతిరోజూ సభలు, సమావేశాలు జరుగుతూనే ఉన్నాయి. ఓ ఉన్నతాధికారి మాటల్లో చెప్పాలంటే 'సంపన్నులు కాంట్రాక్టులు దక్కించుకోడానికి చూస్తున్నారు తప్ప, పేదలను ఉద్ధరించే పని వారికి పట్టదు కదా' అంటూ స్పందించారు. మరికొంతమంది కాంట్రాక్టర్లయితే ఎంతో కొంత 'ఫండ్'రూపంలో ఇచ్చేస్తే సరిపోతుందన్న భావనతోనూ ఉన్నట్లు కనిపిస్తోంది.

'గెజిటెడ్' అధికారులకూ బాధ్యత

తిరుపతి నగరంలో వార్డుల వారీగా సచివాలయాల వారీగా ఇప్పటికే గుర్తించిన బంగారు కుటుంబాలను ఒక్కో గెజిటెడ్ అధికారి కనీసం రెండు నుంచి ఐదుగురిని దత్తత తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఈ ప్రకారం ప్రభుత్వ పథకాలు, దీపం, రేషన్‌కార్డులు, తల్లికి వందనం, రైతుభరోసా ఇలా ప్రభుత్వ పథకాలు ఏవైతే అమలవుతున్నాయో, అందుతున్నాయో లేదో అనే అంశంపై వీరు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. బంగారు కుటుంబాలకు గెజిటెడ్ హోదా కలిగిన ఉద్యోగులు ఆయా శాఖల అధికారులకు తోడ్పాటు అందించాల్సి ఉంటుంది.

ముందుకు రాని మున్సిపల్ కాంట్రాక్టర్లు

పి4 సంబంధించిన సమీక్ష సమావేశాన్ని కమిషనర్ మౌర్య సోమవారం కచ్చపి ఆడిటోరియంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన సిబ్బందితోపాటు మున్సిపల్ కాంట్రాక్టర్లనూ ఆహ్వానించారు. అయితే కొంతమంది కాంట్రాక్టర్లు తమకు గత రెండు సంవత్సరాల నుంచి అభివద్ధి పనులు చేసినా కాంట్రాక్టు బిల్లులు రావడంలేదని, తాము అప్పుల పాలయ్యామని, పిఫోర్లో దత్తత తీసుకోవాలంటే ఎలా అని ప్రశ్నించారు. ఇందుకు అధికారుల నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. అయితే కాంట్రాక్టర్లను ఒప్పించే ప్రయత్నం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా క్లాస్ వన్ కాంట్రాక్టర్లను గుర్తించి వారికి వాట్సాప్ లో మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ భాగం సమాచారం కూడా పంపింది. అయితే కొంతమంది కాంట్రాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. వారిని ఎలాగైనా బుజ్జగించి పి4లో ఒక్కొక్క కుటుంబమైనా దత్తత తీసుకునేలా చేయడానికి ఇంజనీరింగ్ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

సచివాలయ సిబ్బందిపై బాధ్యతలు..

బంగారు కుటుంబాలు గుర్తించి వారిని దత్తత తీసుకునేవారిని గుర్తించే బాధ్యత తిరుపతి కార్పొరేషన్ పరిధిలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్పొరేషన్ లో ఉండే ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించారు. ప్రతిరోజూ నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందితో ఆన్లైన్లో సమావేశం అయ్యి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. దాని తర్వాత క్షేత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత వార్డుల వారిగా ఆయా ప్రాంతాల్లో సమావేశాలు పెట్టి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని నచ్చజెప్పే కార్యక్రమాలు చేస్తున్నారు. ఏదిఏమైనా ఈ పథకంలో దత్తత తీసుకునేవారిని వెతికి పట్టడం అధికార యంత్రాంగానికి కత్తిమీద సాములానే తయారయ్యింది.

ఆలయాల్లో ఇస్రో చైర్మన్ పూజలు

ప్రజాశక్తి - సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి

సూళ్లూరుపేట పట్టణంలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయాన్ని మంగళవారం ఇస్రో చైర్మన్ నారాయణన్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం శ్రీహరికోట నుండి జరగనున్న జిఎస్ఎల్‌విబి ఎఫ్16 రాకెట్ ప్రయోగం నేపథ్యంలో ఇస్రో చైర్మన్ నారాయణన్ చెంగాలమ్మను దర్శించి ప్రయోగం విజయవంతం కావాలని కోరుకున్నారు. ఆయనకు ఆలయం వద్ద ఆలయ సహాయ కమిషనర్ ప్రసన్న లక్ష్మి స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఇస్రో చైర్మన్ నారాయణన్ మీడియాతో మాట్లాడుతూ మధ్యాహ్నం 2 గంటల 10 నిమిషాలకు రాకెట్ కు కౌంట్ డౌన్ ప్రారంభమయ్యిందని, వాతావరణ సమాచారం అందించడంలో నిస్సార్ ఉపగ్రహం అత్యంత కీలకంగా పనిచేస్తుందన్నారు. ఈ ఉపగ్రహంలో నాసా సహకారంతో ఎల్ బ్యాండ్ పేలోడ్స్, ఇస్రో ఎస్ బ్యాండ్ పేలోడ్స్ అమర్చడం జరిగిందన్నారు. ప్రయోగం అనంతరం 40 రోజుల తరువాత నిస్సార్ ఉపగ్రహం సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలియజేసారు . ఇస్రో చైర్మన్ తో పాటు విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ ఉన్నికష్ణన్ నాయర్, షార్ గ్రూప్ మేనేజర్ గోపికష్ణ ఉన్నారు.

- ఇస్రో చైర్మన్ నారాయణన్ మంగళవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. స్వామీ, అమ్మవార్లను దర్శించుకుని అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులు ఆశీర్వచనాలు పలికి ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల ఇస్రో చైర్మన్ నారాయణ మీడియాతో మాట్లాడుతూ శ్రీహరికోటలోని షార్ కేంద్రంగా ఈ నెల 30వ తేదీన చేపట్టనున్న జిఎస్ఎల్వి ఎఫ్- 16 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని ఆదిదంపతుల అనుగ్రహం కోరినట్లు తెలిపారు.



చెంగాలమ్మ ఆలయంలో ఇస్రో చైర్మన్ పూజలు

నిర్దేశిత బస్సుల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణం : మంత్రి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

నిర్దేశిత బస్సుల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆర్టీసీ అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీనిపై అధికారులకు అవగాహన కల్పించేందుకు మంత్రి, ఆర్టీసీ ఉన్నత అధికారులు చర్యలు చేపట్టారు. జోన్లు వారీగా అధికారులకు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రాష్ట్రంలో అతిపెద్ద జోనైనా కడప జోన్ సమావేశాన్ని తిరుపతిలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమలరావుతో పాటు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నిర్దేశించిన బస్సులో మాత్రమే ఉండబోతుందని దీనిపై త్వరలో, సమగ్ర సూచనలు ఇస్తామన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులలో



మహిళల శాతం 30 నుంచి 35 శాతం వరకు ఉందని, ఉచిత ప్రయాణం అమలు చేస్తే అది 65 శాతానికి పెరగవచ్చని అంచనా వేశారు. రద్దీకి అనుగుణంగా బస్సుల నిర్వహణను మరింత మెరుగుపరుచుకోవాలని, బస్సులు కండిషన్ పై డిపో మేనేజర్లు ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. బస్టాండ్లో రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్) అప్పలరాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇంజనీరింగ్) చెంగల్ రెడ్డి, కడప జోన్ ఈడి చంద్రశేఖర్, ఎనిమిది జిల్లాల జిల్లా ప్రజా రవాణా అధికారులు, సీనియర్ స్కిల్ ఆఫీసర్లు, డిపో మేనేజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



పాఠశాలల విలీనాన్ని ఆపాలని డివైఈవోకు సిపిఎం వినతి

ప్రజాశక్తి - కెవిబిపురం

కేవీబి పురం మండలంలో అన్యాయంగా అక్రమంగా 44 పాఠశాలలను జీవో నంబర్ 117 కు అనుకూలంగా మూడు, నాలుగు, ఐదు తరగతులను రద్దు చేసి మూడు నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాల్లో పాఠశాలకు విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు సిపిఎం జిల్లా నాయకులు దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో కేవీబీపురం పర్యటనకు విచ్చేసిన జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా దాసరి జనార్ధన్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కెవిబిపురం మండలంలో ఒకప్పుడు పాఠశాలల ఏర్పాటుకు ఆందోళనలు చేసి, ప్రజాప్రతినిధులను నిలదీసి దళితవాడలకు, ఎస్టీ కాలనీలకు పాఠశాలలను మంజూరు చేయించుకున్నామన్నారు. నేడు పేద, బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యపై ప్రభావం చూపేలా జీవో నంబర్ 117 అడ్డంకిగా ఉందన్నారు. పాత పద్ధతిలోనే పాఠశాలలను కొనసాగించాలని ఎపి పురం, పాతపాలెం దళితవాడ గ్రామస్తులు అర్జీలు ఇచ్చారు. మండలంలో అత్యంత సమస్యాత్మకంగా ఉన్న గురుకులకండ్రిగ, ఎస్-ఎల్ పురం ఎస్టీ కాలనీ, బంగారంక ండ్రిగ, జ్ఞానమ్మకండ్రిగ, వగత్తూరు ఎస్టీ కాలనీల్లోనే పాఠశాలలను యథావిధిగా కొనసాగించాలన్నారు. అధికారులు స్పందించని పక్షంలో కలెక్టరేట్ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాతపాళ్యం సర్పంచి ప్రేమ్‌కుమార్, విద్యాకమిటీ ఛైర్మన్లు నాగరాజు, అక్కులయ్య పాల్గొన్నారు

నేలపట్టు ఇక 'ఈసీజెడ్'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి జిల్లా పరిధిలోని అత్యంత పేరుగాంచిన నేలపట్టు పక్షి అభయారణ్యమును ఎకో సెన్సిటివ్ జోన్ (ఈసిజెడ్) గా మార్చడానికి జోనల్ మాస్టర్ ప్లాన్ తయారీపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో అభివద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యం సాధించడానికి అన్ని శాఖల సమన్వయం అత్యంత అవసరమన్నారు. ఈ ప్రక్రియలో ప్రజల జీవనోపాధి, భద్రత, భవిష్యత్ తరాల కోసం ప్రకతి పరిరక్షణ రెండూ ముఖ్యమన్నారు. ప్రతి శాఖ తమ పాత్రను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగం నుండి జోనల్ మాస్టర్ ప్లాన్ కు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తిరుపతి సర్కిల్ సిసిఎఫ్ సెల్వం మాట్లాడుతూ జోనల్ మాస్టర్ ప్లాన్ పర్యావరణ పరిరక్షణకు, స్థానిక ప్రదేశాల అభివద్ధికి మార్గదర్శక పథకంగా నిలవాలని, భవిష్యత్ తరాల పట్ల ఎంతో బాధ్యతగా దీనిని తీసుకోవాలన్నారు. డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఈ.హారిక డివైసిఎఫ్ మాట్లాడుతూ ఈ ప్రణాళిక ద్వారా పక్షుల నివాస ప్రాంతాలు, జీవవైవిధ్యం, వన్యప్రాణుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తామని, ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా దీన్ని అమలు చేస్తామన్నారు. జోనల్ మాస్టర్ ప్లాన్ అమల్లో భాగంగా రెండు కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలు, భౌతిక వనరులు, ఆయా ప్రాంత ప్రజల జీవనశైలి, నిషేధించవలసిన, ప్రోత్సహించవలసిన కార్యకలాపాలపై సమగ్ర సమాచారం ఇప్పటికే సేకరించామన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటుగా గ్రామీణాభివృద్ధికి సైతం ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. వివిధ శాఖల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు వారంలోపు ఇవ్వాలని, లేనిపక్షంలో ప్రస్తుత ముసాయిదానే తుది జోనల్ మాస్టర్ ప్లాన్ గా పరిగణించబడుతుందని, తగిన ప్రక్రియలో ఆమోదించబడుతుందని సిఈడి ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్ ఆనంద్, సబ్ డిఎఫ్ఓ నాగభూషణం, అదనపు ఎస్పీ వెంకట్రావు, డిపిఓ సుశీల దేవి, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, డ్వామా పిడి శ్రీనివాసరావు, తిరుపతి మున్సిపల్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్, జిల్లా సిపిఓ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి దశరథరామిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి, ల్యాండ్ అండ్ సర్వే ఏడి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



'జక్కదొన'కు ప్రథమ బహుమతి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ తిరుపతి రచయిత ఆర్.సి.కష్ణస్వామి రాజు రచించిన జక్కదొన పుస్తకానికి ఖమ్మం హాసిని రామచంద్ర లిటరరీ ఫౌండేషన్ వారి 2025 కథా సంపుటాల పోటీలో ప్రథమ బహుమతి లభించింది. ఆగస్టు 17 న ఖమ్మం లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రచయితకు నగదు బహుమతి, మెమెంటో తొ పాటు సన్మానం చేయనున్నట్లు నిర్వాహకులు తోట సుభాషిణి తెలిపారు. రచయిత ఇప్పటి వరకూ 20 పుస్తకాలను వెలుగులోకి తెచ్చారు. వాటిలో రెండు పుస్తకాలు కన్నడంలోకి అనువదింపబడ్డాయి. రచయిత ఈ జక్కదొన పుస్తకాన్ని రాయలసీమ సిన్నోడిగా పేరుగాంచిన ప్రసిద్ధ రచయిత పులికంటి కష్ణారెడ్డికి అంకితం ఇచ్చారు. పాత చిత్తూరు జిల్లా సామాజిక స్థితిగతులను, సాంస్కతిక నేపథ్యాన్ని సామాన్యుడి సంభాషణల్లా ఉండే 21 కథలతో వెలువడిన పుస్తకం ఇది. మానవీయ పరిమళాలను వెదజల్లుతూ స్థానికత నేపథ్యంతో ఉన్న అన్ని కథలూ పాఠకులను ఆకట్టుకుంటాయని సమీక్షకులు చెబుతున్నారు. పల్లెల్లో నడిచే ఈ కథల్లో పద్యాలు, పాటలు వుండటం విశేషం.

పాకాల విద్యాసంస్థల్లో సమస్యలు పరిష్కరించండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి -రామచంద్రపురం(పాకాల)

పాకాలలో డిగ్రీ కళాశాలలో భవన వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, వెంటనే విద్యాసంస్థలలో సమస్యల పరిష్కారానికి కషి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి, జిల్లా అధ్యక్షులు అక్బర్లు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా సచివాలయంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు దష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. జూనియర్ కళాశాల లోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతులు నిర్వహించడం జరుగుతుందని, 'విద్యార్థులు ఫుల్.. వసతులు నిల్' అని అన్నారు. విద్యార్థులకు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారనికలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. డిగ్రీ కళాశాల నూతన భవనాలు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి చదివే విద్యార్థులకు వసతి లేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శివ,వినోద్ పాల్గొన్నారు.

పట్టపగలు ఇళ్లను కొల్లగొట్టే దొంగ అరెస్ట్

రూ.27 లక్షల సొత్తు స్వాధీనం




ప్రజాశక్తి -తిరుపతి సిటీ

పగటిపూట ఎవరూ లేని ఇళ్లలోకి దూరి చోరీలకు పాల్పడుతున్న దొంగను అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుంచి 27 లక్షల రూపాయల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. తిరుపతి పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లా, బోడిగాడితోటకు చెందిన మీదూరి సునీల్, ప్రస్తుతం నెల్లూరు టౌన్ పెన్నా నది ఒడ్డున ఉన్న జనార్ధన కాలనీలో నివాసం వుంటున్నాడు. ఇతను జల్సాలకు అలవాటు పడి, ఎవరూ లేని ఇళ్లను టార్గెట్ చేసుకొని, చోరీలకు పాల్పడేవాడని తెలిపారు. ఇతనిపై నిఘా ఉంచిన నాయుడుపేట పోలీసులు మంగళవారం అతనిని అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 27 లక్షల రూపాయలు విలువ చేసే బంగారు ఆభరణాలు, ద్విచక్ర వాహనం, సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే సునీల్ పై 37 కేసులు ఉండగా 9 కేసుల్లో రికవరీ చేసామని, శ్రీకాళహస్తి వన్ టౌన్, టూ టౌన్, తొట్టంబేడు , బి ఎన్ కండ్రిగ, నాయుడుపేట, గూడూరు ప్రాంతాలలో పలు నేరాలకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. ఇంటి నుండి బయటకు వెళ్లే వారు ఎల్ హెచ్ ఎం ఎస్ కెమెరాలను ఉపయోగించుకోవాలంటూ ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన సూచించారు. గజదొంగను పట్టుకోవడంలో విశేష ప్రతిభ కనబరిచిన వన్ టౌన్ సీఐ గోపి, తొట్టంబేడు ఎస్ఐ రామాంజనేయులు, కానిస్టేబుళ్ళు హేమాద్రి, శంకరయ్య, అరుణ్ కుమార్, భరత్, బాబు, బాల కష్ణ, గంగాధర్, చటర్జీలను ఎస్పీ అభినందించారు. వారికి రివార్డులను ప్రకటించారు. తిరుపతి క్రైమ్ అదనపు ఎస్పీ నాగభూషణం, శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి పాల్గొన్నారు.

టిటిడికి ఆస్తి విరాళం

ప్రజాశక్తి -తిరుమల



కీర్తిశేషులు భాస్కర్ రావు స్ఫూర్తితో తమ ఇంటిని టీటీడీకి విరాళంగా అందజేశారు. హైదరాబాద్ మల్కాజ్ గిరిలోని వసంతపురి కాలనీకి చెందిన సునీత దేవి, కనక దుర్గ ప్రసాద్ దంపతులు రూ.18.75 లక్షల విలువైన 250 చదరపు గజాల గల తమ ఇంటిని మంగళవారం శ్రీవారికి విరాళంగా అందించారు. హైదరాబాద్ కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి భాస్కర్ రావు ఇటీవల తన మరణానంతరం వీలునామా ద్వారా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారికి రూ.3 కోట్లు విలువైన ఇంటిని, రూ.66 లక్షల బ్యాంకులోని ఫిక్స్‌డ్ డిపాజిట్లను టీటీడీకి విరాళంగా ఇవ్వడం విదితమే. శ్రీ భాస్కర్ రావు స్ఫూర్తితో టి.సునీత దేవి, టి.కనక దుర్గ ప్రసాద్ దంపతులు తమకు సంతానం లేకపోవడంతో తమ తదనంతరం తమ ఆస్తి శ్రీవారికి చెందేలా వీలునామా రాసి స్వామివారిపై అపారమైన భక్తిని చాటుకున్నారు. ఆస్తికి సంబంధించిన పత్రాలను మంగళవారం తిరుమలలోని అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారిపై అపారమైన భక్తితో తమ ఇంటిని విరాళంగా ఇవ్వడం ఇతర భక్తులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని దాతలను అదనపు ఈవో అభినందించారు.

ఒకటో తేదీ నుంచి... భూముల ఆటో మ్యుటేషన్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

మున్సిపల్ సేవల్లో మరింత పారదర్శకత తీసుకొచ్చేందుకు వీలుగా ప్రభుత్వం ఆటో మ్యుటేషన్ విధానాన్ని అందుబాటులోకి తెస్తోంది. విజయవాడలో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేసి సత్ఫలితాలు సాధించడంతో రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్ల పరిధిలో ఆగస్టు ఒకటి నుంచి అమలుకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. చిత్తూరు, తిరుపతి నగరపాలక సంస్థల్లో కొత్తగా అర్బన్ ఆటో మ్యుటేషన్ విధానం అమలు కోసం అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ, పురపాలక శాఖల సమన్వయంతో ఈ నూతన విధానం అమలు కానుంది. ఇందుకోసం ఆస్తుల రిజిస్ట్రేషన్ ఆటోమేటిగ్గా మ్యుటేషన్ జరిగేందుకు సాఫ్ట్‌వేర్ (కార్డ్ ప్రైమ్ 2.0) సిద్ధంచేశారు. ప్ర స్తుతం ఆటో మ్యుటేషన్ విధానం పొలాల కొనుగోళ్ళకే ఉంది. వచ్చేనెల నుంచి నగరపాలక సంస్థల్లోనూ ప్రారంభం కానుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య తెలిపారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో మఠం భూములు, డీకేటి పట్టా భూములకు మ్యుటేషన్ చేయడం లేదన్నారు.

అవకతవకలకు తావులేకుండా...

నగరాల్లో ఏదైనా స్థలం లేదా ఇల్లు తీసుకుంటే కొనుగో లుదారులు ఆ ఆస్తిని తమ పేరిట మార్చుకునేందుకు నగరపాలకసంస్థ కార్యాలయంలో ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాలి. సచివాలయాల ద్వారా రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు ఆన్లైన్లో పంపితే వాటిని కార్పొరేషన్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, టైటిల్ మార్చి పన్ను విధిస్తారు. ఈ క్రమంలో మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున వస్తూ ళ్ళకు పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. కొత్త విధానం అమలుతో ఈ సమస్య ఉండబోదు. రిజిస్ట్రేషన్ తర్వాత ఆస్తి వివరాలు, పన్నుల నమోదు, ప్రాపర్టీ ట్యాక్స్ రికార్డుల్లో ఆటోమేటిక్‌గా చేరుతాయి. దీనివల్ల కక్షిదారులకు సమయం ఆదా అవుతుంది. డిజిటల్ డేటా ఆధారంగా పారదర్శకతతో కూడిన సేవలు అందుబాటులోకి వస్తాయి.

పన్ను రశీదు ఇస్తే చాలు

రిజిస్ట్రేషన్ సమయంలో గతంలో చెల్లిస్తున్న ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ చెల్లింపులను సమర్పించాలి. ఖాళీస్థలం అయితే వేకెంట్ ల్యాండ్ రశీదు అందజేయాలి. తద్వారా ఆటోమేటిక్గా రికార్డుల్లోకి పేరు మారివస్తుంది. అవి లేనిపక్షంలో మ్యుటేషన్ జరగదు. స్లాట్ బుకింగ్ అవసరాన్ని వివరిస్తూ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి మున్సిపల్ లాగిన్‌కు సమాచారం వచ్చిన మేరకు పేరు మార్చి పన్ను విధిస్తారు. ఒక ఆస్తిని ఇద్దరూ లేదా ముగ్గురు కలసి కొనుగోలు చేసినా ఇదే విధానం వర్తిస్తుంది. అందరూ మున్సిపాలిటీ అసెస్సీ నెంబర్లు తప్పక నమోదుచేయాలి.

మార్కెట్ విలువ, విస్తీర్ణం బట్టి మ్యుటేషన్ ఛార్జీలు...

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ వివరాలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు తెలియజేస్తారు. అక్కడ పరిశీలించి ఒకే ఆటోమ్యుటేషన్ సర్టిఫికేట్ జనరేట్ అవుతు ప్రక్రియ ముగిశాక అర్బన్ సబ్ రిజిస్ట్రార్ ద్వారా కొత్త డాక్యుమెంట్లతో పాటు ఆస్తి బదిలీ పత్రం కూడా పొందేలా ప్రక్రియ చేపట్టారు. విలువ, విస్తీర్ణం బట్టి మ్యుటేషన్ ఛార్జీలు అదనం. ఒక అసెస్మెంట్ నెంబర్పై ఒకటికంటే ఎక్కువ ఆస్తులున్నా పార్టులవారీగా రిజిస్ట్రేషన్ జరిగినా ఆటోమ్యు టేషన్ జరిగిపోతుంది. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ జరిగే సమయంలో ఆస్తిపన్ను చెల్లింపులు జరిగాయా లేదా అనే విషయం సబ్ రిజిస్ట్రార్లు చూసేది లేదు. అయితే కొత్త మ్యుటేషన్ విధానంలో బకాయిలు చెల్లిస్తేనే రిజిస్ట్రేషన్ సాధ్యమౌతుంది. ఒకవేళ పన్నులు బకాయి ఉంటే తప్పని సరిగా చెల్లించాలి. అప్పుడే నో డ్యూస్ కింద గుర్తించి మ్యుటేషన్ చేస్తారు.

సద్వినియోగం చేసుకోండి...

జిల్లా రిజిస్ట్రార్ శివకుమార్

ఆగస్టు 1 నుంచి జరిగే రిజిస్ట్రేషన్లకు ఈ సదు పాయం వర్తిస్తుంది. ఆ సమయంలోనే సరైన వివ రాలు అందించి అర్బన్ ఆటో మ్యుటేషన్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.అసెస్మెంట్ ఇంటి లేదా ఖాళీ స్థలాల నెంబర్లు ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. అలా లేకుంటే రిజిస్ట్రేషన్ శాఖ పబ్లిక్ డేటా ఎంట్రీలో కొత్త అసెస్మెంట్ నెంబరును తామే తయారుచేసి మున్సిపల్ లాగిన్ కు పంపిస్తాం.

స్కిట్‌కు నాలుగేళ్లలో జాతీయ ఖ్యాతి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

'శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకిచ్చిన ఎన్నికల హామీ మేరకు స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలకు తిరిగి ప్రాణం పోశా.. మాట నిలబెట్టుకున్నా' అని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. జేఎన్టీయూ అనంతపురం అనుబంధంగా స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 28వ తేదీ నుంచి రెండో దశ వెబ్ కౌన్సెలింగ్ ప్రారంభమైన నేపథ్యంలో మంగళవారం జేఎన్టీయూ వైస్ ఛాన్సిలర్ సుదర్శన్ రావు తో కలిసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్కిట్ ను సందర్శించారు. వచ్చే నాలుగేళ్లలో దేశం గర్వించదగ్గ ఇంజనీరింగ్ కళాశాలగా స్కిట్ ను తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ముక్కంటి ఆశీస్సులతో, జేఎన్టీయూ బ్రాండ్ తో స్కిట్ ఖ్యాతిని దశదిశలా వ్యాప్తి చెందిస్తామని స్పష్టం చేశారు. సిబ్బంది నియామకం జేఎన్టీయూ చూసుకుంటుందని తెలిపారు. ఈవో బాపిరెడ్డి, బొజ్జల రిషితా రెడ్డి, టీడీపీ నేతలు రంగినేని చెంచయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని పలు లాడ్జీలలో సోమవారం రాత్రి డిఎస్పి నరసింహమూర్తి సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రికార్డులను పరిశీలించి గదులలో సోదాలు చేశారు. బస చేయడానికి వచ్చే వారి గుర్తింపు కార్డులు, వివరాలను రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. లాడ్జిల కేంద్రంగా నేరాలు చేసినా, అసాంఘిక కార్యకలాపాలు జరిగినా కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సిమ్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్ వి కుమార్ ఆదేశాల మేరకు వైద్యాధికారి నాగరాజు ఆధ్వర్యంలో పింక్ బస్సు ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. స్థానిక ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య సిబ్బంది వారికి కేన్సర్ పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు బిపి, షుగర్ పరీక్షలతో పాటు వివిధ కేన్సర్ పరీక్షలు చేయించుకుని ముందు జాగ్రత్త వహిస్తే కేన్సర్ ను జయించవచ్చని తెలిపారు. 31న ఎలమంద,నెరబైలు పిహెచ్సి కేంద్రాలలో కేన్సర్ పరీక్ష శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రావారిపాలెం పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : వివిధ రంగాల్లో తమ ప్రత్యేకమైన పరిశోధనల ద్వారా డాక్టరేట్ పట్టా పొందిన అధ్యాపకులను ఆదిశంకర డీమ్డ్ టు బి యూనివర్సిటీలో మంగళవారం ఛాన్సలర్ వంకీ పెంచలయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టరేట్ పొందిన సురేష్, వరదగల జగదీష్, జడ్డా అమరేంద్రలు యూనివర్సిటీలో పనిచేస్తూ, వివిధ అంశాల్లో పరిశోధనలు చేసి డాక్టరేట్లు పొందడం అభినందనీయమన్నారు. తమ సంస్థలో సుదీర్ఘ కాలం పనిచేస్తూ, సంస్థ ఉన్నతికి దోహదపడ్డారన్నారు. వారికి డాక్టరేట్ రావడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైప్ లైన్ పనులు తనిఖీ

ప్రజాశక్తి - వాకాడు: మండల పరిధి, కొండూరు పాలెంలో 90 లక్షల రూపాయలతో నిర్మించిన 40,000 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు, పైప్ లైన్ ఏర్పాటు పనులను మంగళవారం ఆర్డబ్ల్యూఎస్ క్వాలిటీ కంట్రోల్ అధికారి తనిఖీ చేశారు. క్వాలిటీ కంట్రోల్ ఏఈ వెంట వాకాడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమాంజలి ఉన్నారు. మరోసారి క్వాలిటీ కంట్రోల్ ఈఈ పనులను పరిశీలిస్తారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పనులు ప్రారంభించగా, నిర్వహణలో అవకతవకలు జరిగాయని, సాంకేతిక లోపాలు ఉన్నాయని ఆరోపణలు వచ్చాయి. ఈ పనుల్లో నిర్వహణ ఆర్డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు, ఏజెన్సీలకు ఫిర్యాదు చేసి క్షుణ్ణంగా విచారణ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఏఐ గ్రాడ్యుయేషన్లో గూడూరు వాసికి పట్టా

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఏఐ (కృత్రిమ మేధ)పై 60 రోజులు నిర్వహించిన గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాంలో గూడూరుకు చెందిన సుధా చంద్రమౌళి టాపర్గా నిలిచారు. హైదరాబాద్ టీ హబ్లో జరిగిన పట్టాల ప్రదానోత్సవంలో ఏఐ పట్టా అందుకున్నట్లు సుధా చంద్రమౌళి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా సుధా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏఐ టెక్నాలజీని నేర్చుకోవాలని, భవిష్యత్తు బాటలు వేసుకోవాలని కోరారు. త్వరలో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో ఏఐ తరగతులు జరిగేలా కృషి చేస్తామన్నారు.

కామ్రేడ్ జనార్దన్ రెడ్డి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - గూడూరు టౌన్: కామ్రేడ్ ఇందుకూరు జనార్దన్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు ఎనలేనివని సీపీఎం నాయకులు కొనియాడారు. గూడూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో జనార్దన్ రెడ్డి 11 వర్ధంతి వేడుకలు జోగి శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జోగి శివకుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ ఇందుకూరు జనార్దన్ రెడ్డి గూడూరు పార్టీ డివిజన్ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేసి, పార్టీని అభివృద్ధి చేశారన్నారు. తన తుది శ్వాస వరకు పేదల పక్షాన పోరాటం చేశారన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిరెడ్డి, గుర్రం రమణయ్య, ఆర్. శ్రీనివాసులు, గంటా వెంకటేశ్వర్లు, ఎస్.ముత్యాలయ్య, అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, చంద్రమోహన్, బి.చంద్రయ్య, పుట్టా శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో అంతర్జాతీయ పులి దినోత్సవం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అంతర్జాతీయ పులి దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి, ఎస్.వి. జూవలాజికల్ పార్క్ బృందం తిరుపతి, శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు పులుల సంరక్షణ, అవసరంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వన్యప్రాణుల రక్షణ, పులుల జీవవైవిధ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని వన్యప్రాణి సంరక్షణ అవగాహన కార్యక్రమంలో భాగంగా జూ పార్క్ విద్యా విభాగం నిర్వహించిందని అధికారులు తెలిపారు.

సహదేవ రెడ్డి వ్యాఖ్యలు సత్యదూరం

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు: టిడిపి నేతలపై సహదేవ రెడ్డి చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని టిడిపి మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి పేర్కొన్నారు. చిన్నగొట్టిగల్లులో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి కార్యకర్త బాలిరెడ్డి భరత్ రెడ్డిపై దాడి చేయించింది ముమ్మాటికీ సహదేవ రెడ్డేనన్నారు. భాకరాపేటలో సాకిరి భూపాల్ మామిడి చెట్టు నరికివేశారని సహదేవ రెడ్డి ఆరోపణకు స్పందిస్తూ ఇతరుల భూములు ఆక్రమించి చెట్టు నాటితే, రైతులే కూల్చారని, మారసానిపాని పల్లెలో పురుషోత్తం రెడ్డి చింతచెట్లు నరికేసారన్నారు. జయమ్మ భూమిలో ఉన్న చెట్టును రెవెన్యూ అనుమతులతో, కోర్టు ఉత్తర్వుల మేరకు తొలగించారని తెలిపారు. పురుషోత్తం రెడ్డి మొబైల్, బంగారం, పనిముట్లు దోచుకెళ్లారని గుర్తు చేశారు. సహదేవరెడ్డి వ్యాఖ్యలు సత్య దూరమని స్పష్టం చేశారు.

సేంద్రియ ఎరువుల వాడకం శ్రేయస్కరం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: స్థానిక మున్సిపాలిటీ పరిధి, అమరం కండ్రిగలో పీఎంఆర్పీ పథకం కింద మంగళవారం జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారు రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పురుగు మందులు, కలుపు మందుల వాడకం వాతావరణానికి, భూమికి, మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని హెచ్చరించారు. సాగు ఖర్చులు కూడా ఎక్కువని తెలిపారు. పుత్తూరు డివిజన్ ఏడిఏ లక్ష్మీదేవి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సేంద్రీయ ఎరువులు వాడాలని సూచించారు. వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలను తెలిపారు. పుత్తూరు మండల వ్యవసాయ అధికారి కోదండయ్య మాట్లాడుతూ పంటల బీమా పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అమరం కండ్రిగ గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రియాంక, జిల్లా వనరుల కేంద్రం ఏఈఓ రవిచంద్ర, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి జిల్లాలో, ప్రభుత్వ వసతి గృహాలు ప్రారంభమయి 2 నెలలు గడుస్తున్నా సమస్యలు అలాగే ఉన్నాయని, ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ వెంకటేశ్వర్కు హాస్టల్ సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. పుత్తూరు బీసీ హాస్టల్ ప్రైవేట్ భవనంలో కొనసాగుతున్నాయని, ప్రైవేట్ యాజమాన్యం బిల్డింగ్ కాళీ చేయాలనీ చెప్పడంతో విద్యార్థులు అయోమయంలో ఉన్నారన్నారు. చంద్రగిరి బీసీ బాలికల హాస్టల్లో గదులు చాలక ఒకే గదిలో 20-25 మంది ఉంటున్నారని తెలిపారు. సత్యవేడు ఎస్సి కళాశాల హాస్టల్ భవనం శిధిల స్థాయికి చేరిందని విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. సూళ్లూరుపేట, వెంకటగిరి, నాయుడుపేటలో విద్యార్థులకు సరిపడ హాస్టల్స్ లేక దూరప్రాంతాల విద్యార్థులు అవస్థలుపడుతున్నారన్నారు. తిరుపతి విద్యా కేంద్రం అయినందున విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని, హాస్టళ్ల సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు అక్బర్, భగత్, రవి, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, జిల్లా నాయకులు శివ పాల్గొన్నారు.

శ్రమజీవుల సంబరాలలో శత జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : భారత కమ్యూనిస్టు పార్టీ పుత్తూరు, అంబేద్కర్ భవనంలో మంగళవారం11వ మహాసభ మహేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాలు చేసిన ఘనత సిపిఐకి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించి, ప్రజలపై విద్యుత్ భారం మోపుతోందని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీల అమలులో విఫలమైందన్నారు. మధ్యాహ్న బోజన కార్మికులు, ఆయాలు, స్వీపర్లు అతి తక్కువ వేతనాలతో ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు కొత్త కార్మిక చట్టాలు తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలు చేసే ప్రయత్నం చేస్తున్నాయని, వీటన్నిటికీ వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ రానున్న కాలంలో పోరాటాలకు శ్రీకారం చుడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, రాధాకృష్ణ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, గోపి, మనీ, శరవణ, విజయ్, సెల్వ రాజా చారి, రమేష్, లావణ్య, ధనలక్ష్మి, రోజా తదితరులు పాల్గొన్నారు.

■ సిపిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తిరుపతి జిల్లా మహాసభలు 3,4,5 తేదీలలో సూళ్లూరుపేటలో జరుగుతాయని తిరుపతి జిల్లా సమితి సభ్యులు కత్తి ధర్మయ్య తెలిపారు. మొదటి రోజు మధ్యాహ్నం మూడు గంటలకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు బుచ్చినాయుడుకండ్రిగ నుండి పార్టీ లీడర్లు, కార్యకర్తలు, సభ్యులు, సానుభూతిపరులు ప్రతి హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కారణమెట్ట వి ఎస్ పురం శాఖ కార్యదర్శులు, సభ్యులు, వీరాస్వామి, రమణయ్య, చుక్కలింగం, సుబ్రహ్మణ్యం, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

■ గోడపత్రికల విడుదల

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఆగస్టు 3న సూళ్లూరుపేటలో జరిగే సిపిఐ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ 2వ జిల్లా కార్యదర్శి పి.మురళి గోడ పత్రికలు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ సిపిఐ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరుగుతున్న జిల్లా మహాసభలకు ప్రాధాన్యత కూడుకున్నదన్నారు. ఈ నేపథ్యంలో శాఖ మండల మహాసభల నుండి జిల్లా రాష్ట్ర, మహాసభల వరకు ఘనంగా నిర్వహించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన అధ్వానంగా ఉందని ధ్వజమెత్తారు. సీపీఐ 2వ మహాసభలు జయప్రదం చేయడానికి పార్టీ సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర్ కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, ఉదయ్, కేవై రాజా, శివ, నాగరాజు, పద్మనాభ రెడ్డి, బాబు తదితరులుపాల్గొన్నారు.

నవోదయ దరఖాస్తుకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి - క్యాంపస్ : 2026-2027 విద్యా సంవత్సరానికి, జవహర్ నవోదయ విద్యాలయలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు సమర్పణకు ఆగస్టు 13 వరకు పొడగించినట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.యన్.విశ్వ నాథ్ రెడ్డి తెలిపారు. ప్రవేశ పరీక్ష విధానం, దరఖాస్తు సమాచారం విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రంలో పొందవచ్చని తెలిపారు. వివరాలకు 8688888802 / 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

అంతర్జాతీయ భాగస్వామ్యానికి ఒప్పందం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, సొసైటీ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ అండ్ ఇంట్రప్రెన్యూర్షిప్ గోవిన్ హోల్డింగ్స్, సింగపూర్తో ఒక మెమొరాండమ్ ఆఫ్ అండర్స్టాండింగ్ పై సంతకం చేశాయి. గోవిన్ హోల్డింగ్స్ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈఓ డాక్టర్ ఆనంద్ గోవిందలురి జూన్ 21న, ఎస్ఎస్ఐఐఈ -టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్లో ప్రారంభమైన నిధి-ప్రయాస్శాల కార్యక్రమం సందర్భంగా చేసిన సందర్శనకు అనుబంధంగా భావించవచ్చని వర్శిటీ ప్రతినిధులు తెలిపారు. ఆయన "స్టార్టప్ వృద్ధి కోసం చట్టపరమైన, ఆర్థిక నిర్మాణం" అంశంపై నిపుణునిగా సెషన్ నిర్వహించారు. సింగపూర్లో ప్రధాన కార్యాలయం ఉన్న గోవిన్ హోల్డింగ్స్ స్టార్టప్ ఇన్నోవేషన్, ఇన్క్యుబేషన్, బయో మెడికల్ ఉద్భవం, పెట్టుబడుల రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇరు సంస్థలు తమ ప్రత్యేకతలు, వనరులను వినియోగించుకొని ఒకదానికొకటి మద్దతుగా అనేక కార్యక్రమాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ ఒప్పందాలు కుదిరాయి. ఎస్పీఎంవీవీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజనీ, ఎస్ఎస్ఐఐఈ-టీబీఐ, సీఈఓ డాక్టర్ జె.సూర్య కుమార్, అతని బృందాన్ని అభినందిస్తూ ప్రపంచ స్థాయి భాగస్వామ్యాలతో ఆవిష్కరణకు దోహదపడే చర్యలను తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా దువ్వూరు మధుసూదన్ రెడ్డి



ప్రజాశక్తి - వాకాడు: వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఎంపికయ్యారు. ప్రస్తుతం మధు రెడ్డి వాకాడు మండలం టిడిపి అధ్యక్షుడుగా ఉన్నారు. గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆశీస్సులతో ఈ పదవి రావడం సంతోషంగా ఉందని మధు రెడ్డి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక మోసాలపై చర్యలకు ఎస్ ఈబిఐ శ్రీకారం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఎస్ ఈబిఐ) దేశవ్యాప్తంగా పెట్టుబడిదారుల అవగాహన పెంచేందుకు సెబీ వర్స్ స్కాం ప్రచారాన్ని ప్రారంభించిందని ఆ సంస్థ పిఆర్ఓ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రచారం ద్వారా రకరకాల ఆర్థిక మోసాల నుంచి ఎలా కాపాడుకోవాలో పెట్టుబడిదారులకు తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నకిలీ ట్రేడింగ్ యాప్స్, డీప్ ఫేక్ వీడియోల నుండి అనధికార పెట్టుబడి సలహాదారులు, సోషల్ మీడియాలో తప్పుదోవ పట్టించే స్టాక్ సూచనల వరకు, స్కామర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, పెట్టుబడిదారుల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నారు. మోసపూరిత కార్యకలాపాలను గుర్తిస్తే సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ 1930 నెంబర్కు కాల్ చేయవచ్చని తెలిపారు. పెట్టుబడిదారుల మద్దతు కోసం, ఎస్ ఈబిఐని 1800 266 0050 నెంబర్లో సంప్రదించాలని సూచించారు.

ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలపై అవగాహన

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఇంటర్మీడియట్ విద్యలో 2025-26 విద్యా సంవత్సరంలో కొత్తగా తీసుకువచ్చిన సంస్కరణలపై తిరుపతి జిల్లాలోని అన్ని యాజమాన్యాల కళాశాలల ప్రిన్సిపాల్లకు ఆర్ఐఓ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. స్థానిక ఎస్వి జూనియర్ కళాశాల మంగళవారం జరిగిన కార్యక్రమం ఆయన మాట్లాడుతూ సిలబస్ మార్పు, సబ్జెక్టు కలయిక, ప్రశ్నాపత్రంలో మార్పులను వివరించారు. ఎంసెట్, నీట్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయలన్నారు.ఈ సంస్కరణల్లో భాగంగా మాథ్స్-ఏ, మాథ్స్-బి సబ్జెక్టులను విలీనం చేసి మ్యాథమెటిక్స్ సబ్జెక్టుగా, బోటనీ, జువాలజీ సబ్జెక్టులను విలీనం చేసి బయాలజీ సబ్జెక్టుగా ఈ ఏడాది మొదటి సంవత్సరం విద్యార్థులకు అమలు చేస్తున్నామని తెలిపారు. ద్వితీయ సంవత్సరం గ్రూపుల్లో గాని, సబ్జెక్టుల విలీనంలో గాని, ప్రశ్నాపత్రాల్లో మార్పు లేదన్నారు. 2026-27 విద్యా సంవత్సరంలో ద్వితీయ సంవత్సరంలో కూడా మార్పులు ఉంటాయని తెలిపారు.

ఏపీలో శాంతి భద్రతలపై ఎంపీ ఆందోళన

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్లో శాంతి భద్రతలు క్షీణించాయని వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి మంగళవారం మేటర్ అండర్ రూల్ 377 ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి జరుగుతోందని పేర్కొన్నారు. రాజంపేట ఎంపీ, వైసీపీ ఫ్లోర్ లీడర్ పి.వి.మిథున్ రెడ్డిని అక్రమ కేసులో అరెస్టు చేయడం గురించి ప్రస్తావించారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడం, ప్రభుత్వంపై విమర్శలు చేసిన వారిని బెదిరించడం, పోలీసు యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం, ఇవన్నీ రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా జరుగుతున్న చర్యలుగా భావించాలని ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు. కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, రాజ్యాంగం అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలి కోరారు.



పరుశురామేశ్వరుని సేవలో ఏపీ టూరిజం మంత్రి

ప్రజాశక్తి -ఏర్పేడు : గుడిమల్లం శ్రీ పరుశురామేశ్వర స్వామిని ఏపీ టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణ అధికారి రామచంద్రారెడ్డి స్వామి అమ్మవార్ల దర్శనం చేయించి తీర్థప్రసాదాలను అందించారు.

ముక్కంటిని దర్శించుకున్న మంత్రి కందుల

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ టూరిజం, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం కుటుంబ సమేతంగా ముక్కంటి ఆలయానికి విచ్చేశారు. ఆయనకు ఆలయ అధికా రులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాలు పలికి ముక్కంటి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపికలు అంద జేశారు. జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూ రు చక్రధర్ మంత్రి ని మర్యాద పూర్వక కలిసి శ్రీకాళహస్తి ప్రాంత రాజకీయ పరిస్థితులపై వివరించారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ఆటో యూనియన్ ఏడవ నగర మహాసభ సందర్భంగా మంగళవారం రామ తులసి కళ్యాణ మండపం వద్ద నుండి ప్రారంభమైన ఆటో ర్యాలీని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలపై ఐకమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వాహన మిత్ర ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించాలన్నారు. ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ర్యాలీ తిరుమల బైపాస్ రోడ్డు, పాత మున్సిపల్ ఆఫీస్ మీదుగా టీటీడీ పరిపాలన భవనం వరకు నిర్వహించారు. అనంతరం వేమన విజ్ఞాన కేంద్రంలో ఆటో యూనియన్ డ్రైవర్ల ప్రతినిధుల సభను నిర్వహించారు. చదువు లేని ఆటో డ్రైవర్లకు అనుభవం ఆధారంగా లైసెన్సులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ సిఐ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తంజావూరు మురళి, ఆటో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి జి.వాసు, సిఐటియు జిల్లా నేత పి.మునిరాజా, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఆంక్షలతో ప్రజాదరణ ఆపలేరు : భూమన కరుణాకర్ రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : పోలీసులు, ప్రభుత్వ ఆంక్షలతో జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో ఉన్న ఆదరణ ఆపలేరని వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి, పద్మావతి పురంలోని ఆయన నివాసంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన నెల్లూరు పర్యటనకు రానున్న జగన్మోహన్ రెడ్డి కార్యక్రమంలో అడుగడుగున పోలీసుల ఆంక్షలు విధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. జైలు వద్దకు ముగ్గురిని మాత్రమే అనుమతిస్తామని, హెలిపాడ్ వద్దకు పదిమందికి మాత్రమే అనుమతి అని, ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి వద్దకు వందమందికి మాత్రమే అనుమతి ఇస్తామని, జన సమీకరణ చేయవద్దని, ర్యాలీలు అనుమతించబోమని వైఎస్ఆర్సిపి నాయకులకు పోలీసులు నోటీసులు జారీ చేయడం శోచనీయమన్నారు. స్వర్ణాంధ్ర సృష్టికర్త అని చెప్పుకుంటున్న చంద్రబాబు పి4 పేరుతో ధనవంతులు పేదలకు సహాయం చేయాలని ఒత్తిడి తేవడం విడ్డూరంగా ఉందన్నారు. ధనవంతులు పేదలకు సహాయం చేసినట్టు చరిత్రలో ఎక్కడా లేదని, చంద్రబాబు చెబుతున్న ధనవంతులు టీచర్లు, ఎంఆర్ఓ ఆఫీసులో పనిచేసే ఉద్యోగులాని ప్రశ్నించారు. చంద్రబాబుకు జగన్మోహన్ రెడ్డికి ఉన్న తేడా ఈ పి4 పథకంతోనే తెలిసిపోయిందన్నారు. ఈ సమావేశంలో తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, వైసిపి యువజన నాయకులు ఉదయం వంశీ తదితరులు పాల్గొన్నారు.

జూపార్కు మార్గంలో వ్యర్థాలు వేయొద్దు : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : అలిపిరి నుండి జూ పార్కు వెళ్ళే మార్గంలో రోడ్డు పక్కన ఎటువంటి వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. అలిపిరి నుండి చెర్లోపల్లి వరకు వెళ్ళే మార్గాన్ని మంగళవారం నగరపాలక సంస్థ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అలిపిరి నుండి జూ పార్కు వరకు రోడ్డుకు ఇరువైపులా చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అలిపిరి నుండి జూ పార్కు వరకు భవన నిర్మాణ వ్యర్థాలు, ఆహార పదార్థాల వ్యర్థాలను వేయడం వలన కుక్కలు, వన్య ప్రాణులు వస్తున్నాయని అన్నారు. దీంతో చిరుత పులులు వంటివి రోడ్లపైకి రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. అలిపిరి నుండి రోడ్డు పక్కన ఎక్కడా వ్యర్థాలు వేయకుండా సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో ప్రత్యేకంగా సిబ్బందితో పెట్రోలింగ్ ఏర్పాటు చేసి వ్యర్థాలను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అన్నారు. రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించి, పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, డీసీపీ ఖాన్, డి.ఈ. మధుబాబు, ఏసిపి బాలాజి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి : జేసీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ : జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై రేణిగుంట, పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి పాల్గొన్నారు.

తిరుమలలో పెద్ద హోటళ్ల టెండరు ఖరారు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో పెద్ద హోటల్స్కు టెండర్లు ఖరారయ్యాయి.. భక్తులకు కొండపై నాణ్యమైన భోజనాన్ని తక్కువ ధరకు అందించే లక్ష్యంతో టీటీడీ ఐదు పెద్ద హోటళ్లకు టెండర్లు ఖరారు చేసింది. కౌస్తుభం అతిథి గహంలోని హోటల్ను హైదరాబాద్ దంతురీ గ్రూప్ ఆఫ్ హోటల్స్ దక్కించుకుంది. శ్రీవత్స హోటల్ను చెన్నై అడయార్ ఆనంద్ భవన్ దక్కించుకుంది. సందీప్ మయూరా హోటల్ను హైదరాబాద్ ప్రెస్మ హాస్పిటాలిటీ సర్వీస్ దక్కించుకుంది. అలాగే ఎస్వీ గెస్ట్ హౌస్లో ఉన్న సారంగి హోటల్ను - ముంబైకి చెందిన శ్రీ సుఖ్ సాగర్ హాస్పిటాలిటీ సర్వీస్ దక్కించుకుంది. సప్తగిరి అతిథి గహంలోని హోటల్ను గుజరాత్ సంకల్ప రిక్రియేషన్ దక్కించుకుంది. ఈ మేరకు టెండర్లు వేసి ఈ హోటళ్లను దక్కించుకున్నారు. తిరుమలలో హోటల్స్ టెండర్లకు సంబంధించి టీటీడీ పలు కీలక మార్పులు చేసింది. ఈ మేరకు హోటళ్ల అద్దెలను తగ్గించారు.. మూడేళ్లు ఉన్న అద్దె గడువును ఐదేళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఐదు పెద్ద హోటల్స్ను నిర్వహించేందుకు గత నెలలో టెండర్లను పిలిచారు. ఈ టెండర్ వేయాలంటే అతడు కచ్చితంగా హిందువు అయి ఉండాలి.. అలాగే వారు కనీసం పది హోటల్స్ నడుపుతూ ఉండాలనే నిబంధన పెట్టారు. అలాగే హోటల్ రంగంలో ఐదేళ్ల అనుభవంఉండాలని టీటీడీ తెలిపింది. ఈ మేరకు పలువురు టెండర్లు వేయగా.. ఐదుగురికి ఐదు హోటల్స్ నడిపే అవకాశం దక్కింది.

యంబియులో ప్రీ-ప్లేస్మెంట్ సెషన్స్

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి): రంగంపేట, మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో మంగళవారం క్యాంపస్ ఎంగేజ్మెంట్లో భాగంగా కాగ్నిజెంట్ కంపెనీ ప్రీ ప్లేస్మెంట్ సెషన్ నిర్వహించింది. ఈ సెషన్కు గ్లోబల్ డెలివరీ భాగస్వామి రాఘవేంద్ర కులకర్ణి నాయకత్వం వహించారు. వారు కొత్త ఐటీ ట్రెండ్లు, నియామక ప్రక్రియలు. సేల్స్ ఫోర్స్, సర్వీస్నౌ, జావా వంటి ప్లాట్ఫామ్లలో నైపుణ్యాలకు పెరుగుతున్న డిమాండ్ గురించి చర్చించారు. సీనియర్ హెచ్ఆర్ మేనేజర్ జితేందర్ సింగ్, జెన్సి ప్రోగ్రామ్ ద్వారా కాగ్నిజెంట్ 2026 ఫ్రెషర్స్ నియామక చొరవల అవలోకనాన్ని అందించారు. ఈ ప్రోగ్రామ్లో జెన్సి (ఎంట్రీ-లెవల్ పాత్రలు), జెన్సి ప్రో (ప్రత్యేక ప్లాట్ఫామ్లు), జెన్సి నెక్ట్స్ (పూర్తి-స్టాక్ డెవలప్మెంట్) ఉన్నాయి. ప్రతిభను పెంపొందించడం, పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేయడంలో కాగ్నిజెంట్ తెలిపే ప్రశ్నోత్తరాల విభాగంతో సెషన్ ముగిసింది.ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ్ రాంరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సారథి, కెరీర్ డెవలప్మెంట్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. ఢిల్లీ బాబు హాజరై విద్యార్థులు కెరీర్లో రాణించాలని ప్రోత్సహించారు.

అనధికార లేఅవుట్లు క్రమబద్ధీకరించుకోండి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఏపీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ డెవలప్మెంట్ శాఖ విడుదల చేసిన జీవో134 ప్రకారం లేఔట్ క్రమబద్ధీకరణ స్కీం 2020కి ప్రభుత్వం కొన్ని సవరణలు చేసినట్లు గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2025 జూన్ 30కి ముందు రిజిస్ట్రేషన్ అయిన లేఔట్లలోని ప్లాట్లను నిర్ణీత అపరాధ రుసుము, 14 శాతం చెల్లించి క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందన్నారు. గూడూరు మున్సిపల్ పరిధిలో రిజిస్ట్రేషన్ అయిన అన్ని లేఔట్లు, ప్లాట్లను ప్రభుత్వం నిర్దేశించిన మేరకు 10 శాతం పబ్లిక్ ప్లేస్ లేదా 14 శాతం పబ్లిక్స్ పీనలైజేషన్ చార్జీలతో సహా చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలన్నారు. అనధికార లే అవుట్లు వేసిన డెవలపర్లు, భూమి యజమానులు, నాన్ లేఔట్ యజమానులు వారి లేఔట్ లోని అన్ని ప్లాట్ల వివరాలు, లేఅవుట్ స్కెచ్ను మున్సిపల్ కార్యాలయంలో అంచేయాలన్నారు.

క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: క్రీడల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్లో చిత్తూరు డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి 31వ తేదీ వరకూ నిర్వహిస్తున్న ఏపీ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్-2025(సీనియర్ మెన్ అండ్ ఉమెన్) పోటీలను మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. సుగుణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడాసదుపాయాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు మెరుగ్గా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ శశి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ద్విచక్ర వాహనాలు ఢీ.. వ్యక్తి మృతి


మృతుడు సునీల్ (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని, వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం తిరుపతిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు నెల్లూరు జిల్లా, కనిగిరి మండలం, పెద్ద కొండూరుకు చెందిన సునీల్(22) డ్రైవర్గా విధులు నిర్వహిస్తూ తిరుపతి ధనలక్ష్మి నగర్లో నివాసం ఉంటున్నాడు. డ్యూటీకి వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరాడు. ఆర్ సి పురం జంక్షన్ నుండి తిరుపతి వైపు వస్తున్న సునీల్ను ఆపోజిట్ రోడ్డులో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన సునీల్ను స్థానికులు సమీపంలోని డిఎన్ఆర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం రుయా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ప్రమాదానికి కారణమైన పాకాలకు చెందిన వాహనదారుడుపై చర్యలు తీసుకోవాలంటూ మృతుడి తండ్రి బాలాజీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు తిరుపతి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్



ప్రజాశక్తి - యర్రావారిపాలెం: అటవీశాఖ అధికారులకు అందిన రహస్య సమాచారం మేరకు సోమవారం సాయంత్రం తలకోన అటవీ ప్రాంతంలో అక్రమంగా ఎర్రచందనం రవాణా చేస్తున్నారని కూంబింగ్ నిర్వహించినట్లు భాకరాపేట రేంజ్ అటవీ శాఖ అధికారి ఎన్ వెంకట్ రమణ తెలిపారు. వాహనంలో అక్రమంగా ఎర్రచందనం లోడింగ్ చేస్తుండగా ఫారెస్ట్ అధికారులు ముగ్గురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. స్మగ్లర్లతోపాటు 8 ఎర్రచందనం కొయ్యలు, కారును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ స్మగ్లర్లు ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన షేక్ మునీర్ భాష, సుండుపల్లికి చెందిన పాలా రామ్మోహన్, రాయచోటికి చెందిన మాకుల జామీర్ అనే ముగ్గురుని పట్టుకున్నారు. పట్టుబడ్డ ఎర్రచందనం విలువ 7 లక్షల 50 వేలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ దాడిలో ఎఫ్ఎస్ఓ, మునిస్వామి నాయక్, ఎఫ్బిఓలు రాజేష్ కుమార్, ప్రదీప్ చాంద్, లక్ష్మీ ప్రసాద్, ప్రొటెక్షన్ వాచర్లు డ్రైవర్ పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి


మృతి చెందిన రాజశేఖర్

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి): టిటిడీలో విధులు నిర్వహిస్తూ ప్రమాదానికి గురైన చంద్రగిరి, రామచంద్ర నగర్కు చెందిన జి.రాజశేఖర్ (62) స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. రాజశేఖర్ విధులు ముగించుకుని గత బుధవారం సాయంత్రం తిరుపతి నుంచి చంద్రగిరికి ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. చంద్రగిరి తిరుపతి రహదారి ముక్కోటి సమీపంలో సాయిబాబా ఆలయం వద్ద వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో రాజశేఖర్కు ముక్కు, చెవిలో తీవ్ర రక్త గాయాలు కాగా, స్థానికులు 108 వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం సిమ్స్కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన సోమవారం మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆయన కుమారుడు హేమంత్ కుమార్ ఫిర్యాదు మేరకు చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రిమాండ్కు ముగ్గురు దొంగలు



ప్రజాశక్తి - నాగలాపురం: మండల కేంద్రమైన నాగలాపురంలో ఈ నెల 20 వ తేది రెండు దుకాణాలు తలుపులు పగలకొట్టిన కేసులో, అదే రోజు వస్త్ర దుఖాణంలో చోరీకి పాల్పడిన ముగ్గురు నిందుతులను రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. మంగళవారం సాయంత్రం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితులు 20వ తేది రాత్రి మహావీర్ బంగారు దుకాణంలో చోరీకి చొరబడేందుకు ప్రయత్నించి, తరువాత బాజారు వీధిలోని ముస్థఫా టెక్స్టైల్స్ వస్త్ర దుఖాణం తలుపులను పగల కొట్టి వస్త్రాలు, నగదు చోరీకి పాల్పడ్డారని తెలిపారు. బాదితులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీసీ కెమెరాలో ఉన్న చిత్రాల ఆధారంగా నిందితులను మంగళవారం ద్వారకా నగర్, నారాయణ రాజు కండ్రిగ మద్యలో ఉన్న వంతెన సమీపంలో విజయపురం మండలం, కాళీకాపురానికి చెందిన మహేష్(20), పిచ్చాటూరు మండలం కారూరుకు చెందిన శ్రీనివాస్(18), సూర్య(22)లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుండ వస్త్రాలు, నగదు స్వాదీనం చేసుకుని,రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ ఎస్ఐ ప్రసాద్, కానిస్టేబల్ సాయి, భూపతి, కృష్ణ, తంబురాజ్లు పాల్గొన్నారు.

చెరువులో మృతదేహం


వెంకట కృష్ణయ్య మృత దేహం

ప్రజాశక్తి - ఓజిలి : మండల పరిధిలోని రావిపాడు చెరువులో మృతదేహం లభ్యమైంది. స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన సమాచారం మేరకు రావిపాడు గ్రామా నికి చెందిన వెంకట కృష్ణయ్య (55) గా గుర్తించామని తెలిపారు. రావిపాడు గ్రామానికి చెందిన వెంకట కృష్ణయ్య మంగళవారం ఉదయం వ్యవసాయం పనుల నిమిత్తం పొలానికి వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు తెలిపి సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలోని సమీప బంధువు లు ఇంటికి వెళ్లి ఆచూకీ కోసం విచారించగా వెంకట కృష్ణయ్య ఆచూకీ లభ్యం కాలేదు. గ్రామ సమీపంలోని చెరువులో మృతి దేహం తేలాడుతుందని ఓ వ్యక్తి గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియ జేశారు. మృత దేహం వెంకట కృష్ణయ్యదిగా గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్ఐ శ్రీకాంత్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు, పుత్తూరు రూరల్ మండల క్లస్టర్ ఇంఛార్జి గంజి మాధవయ్య ఆధ్వర్యంలో రామసముద్రం గ్రామపంచాయతీ బూత్ నంబరు 90, రామసముద్రంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరవ బాలాజీ, ప్రధానకార్యదర్శి హేమంత్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కైలాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోట:కోట మండలం, నెల్లూరుపల్లి కొత్తపాలెంలో



టీడీపీ నేత నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటింటికీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తిరుగుతూ ప్రభుత్వ చేసిన అభివృద్ధిని వివరిస్తున్నారన్నారు. నెల్లూరు పల్లి, కొత్తపాలెం టీడీపీ నేత నెల్లూరు మోహన్ రెడ్డి తన సొంత బంగాళాను టీడీపీ కార్యాలయం గా మార్చారు. ఈ కార్యాలయం ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ వేదికపై 40మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ కి రాజీనామా చేసి టీడీపీలో చేరారు.

ప్రజాశక్తి -ఏర్పేడు : మడిబాక పంచాయతీలోని ఎస్సీ, ఎస్టీ



కాలనీ, రాజుల కండ్రిగలో టిడిపి మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం సూపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పేరం ధనంజయులునాయుడు, నైనారు పున్నారావు, రెడ్డివారి గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రామచంద్రపురం: రాష్ట్రంలో పారిశ్రామిక



అభివృద్ధి.... నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని మాజీ ఎంపీపీ డి బిందు మాధవి అన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనల మంగళవారం రాత్రి మండలంలోని అనుపల్లె గ్రామపంచాయతీ (గోకులాపురం)చెరువు కాడ ఇండ్ల వద్ద సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ తోనే రాష్ట్రానికి భారీగా పరిశ్రమల స్థాపన జరుగుతుందన్నారు. పేదల జీవితాలలో వెలుగు కోసం బంగారు కుటుంబాలను గుర్తించి పి ఫోర్ స్కీమ్ ద్వారా మార్గదర్శకుల చేయూతతో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బండి విజయ్ కుమార్ రెడ్డి, బూత్ ఇన్చార్జిలు ఆకా దేవరాజులు. కే మధుసూదన్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు బి రమణ రెడ్డి, కే చంద్రశేఖర్ రెడ్డి, పాల్గుణ యాదవ్, కృష్ణారెడ్డి, షణ్ముగ రెడ్డి, కే శివారెడ్డి మహిళలు పాల్గొన్నారు.

బ్యాంకుల్లో భద్రతా చర్యలు చేపట్టండి



ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులలో భద్రతపై సీఐ శ్రీకాంత్ రెడ్డి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌లలో తనిఖీలు నిర్వహించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని బ్యాంకు మేనేజర్లకు తెలిపారు. ఏటీఎంల వద్ద సెక్యూరిటీ సిబ్బంది పనితీరు ఆరా తీశారు.ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పులివర్తి లక్ష్మీ భారతికి మంత్రి కొల్లు రవీంద్ర నివాళి



ప్రజాశక్తి - రామచంద్రపురం(పాకాల):చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాతృమూర్తి, దివంగత పులివర్తి లక్ష్మీ భారతికి మంత్రి కొల్లు రవీంద్ర నివాళులర్పించారు. మంగళవారం పులివర్తి నాని స్వగృహంలో పులివర్తి లక్ష్మీ భారతి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

వరలక్ష్మీ వ్రతానికి రేపు ఆన్‌లైన్‌లో టికెట్లు జారీ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుచానూరులో ఆగస్టు 8వ తేదీ శుక్రవారం శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు చీఫ్ పిఆర్ఓ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్థానమండపంలో శుక్రవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు వరలక్ష్మీవ్రతం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు. ఈ వ్రతాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుందని పేర్కొన్నారు. భక్తులు నేరుగా వ్రతంలో పాల్గొనేందుకు జూలై 31న ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో 150 టికెట్లు జారీ చేస్తారు. అదేవిధంగా ఆలయం సమీపం కౌంటర్‌లో ఆగస్టు 7న ఉదయం 9 గంటలకు కరెంట్ బుకింగ్‌లో 150 టికెట్లు విక్రయిస్తారు. రూ.1000/- చెల్లించి భక్తులు టికెట్ కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఒక టికెట్‌పై ఇద్దరు గృహస్తులను అనుమతిస్తారన్నారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయంలో అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, ఊంజల సేవ, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం సేవలను టిటిడి రద్దు చేసిందని, భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

మానవ అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండండి



ప్రజాశక్తి -ఏర్పేడు : బాల, బాలికలు ఎదుర్కొంటున్న అక్రమ రవాణా గురించి, అక్రమ రవాణా చేసి వారి అవయవాలను వారికి తెలియకుండా ఏ విధంగా తీసుకుంటున్నారో అనే విషయం క్లుప్తంగా ప్రగతి సంస్థ మండల కోఆర్డినేటర్ సుభాష్ పాపా నాయుడు పేట జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన మానవ అక్రమ రవాణా దినోత్సవంలో వివరించారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతూ మానవ అవయవాల దోపిడి జరుగుతోందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ మంజుషా, ప్రగతి సంస్థ కార్యకర్తలు సుమలత, రాజేశ్వరి, కళాశాల బృందం పాల్గొన్నారు.

తిరుమలలో ఘనంగా గరుడ పంచమి

ప్రజాశక్తి - తిరుమల:గరుడపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం తిరుమలలో శ్రీమలయప్పస్వామివారు తమ ఇష్టవాహనమైన గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనసేవ ప్రారంభమైంది. ప్రతి ఏడాదీ గరుడ పంచమిని శుక్ల పక్షం ఐదవ రోజు ఘనంగా నిర్వహిస్తారు. గరుడ వాహనసేవలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు



ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండల వ్యాప్తంగా ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినట్లయితే కఠిన చర్యలు తప్పవని సీఐ బి.శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. సీతారాంపేట, ఏర్పేడు ప్రధాన రహదారి సమీపంలో తాగి పడేసిన మద్యం బాటిల్లు ఉండటంతో గ్రామస్తులతో కలిసి శుభ్రం చేయించారు. అక్కడే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పై అవగాహన



ప్రజాశక్తి - రేణిగుంట:తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, మంగళవారం రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది మంగళవారం మల్లవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, బాల్యవివాహాలు, డయల్ 100/112 సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ఐ అరుణ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామారావును బదిలీ చేయాలి



ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్:రామారావును బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 41వ రోజు కు చేరాయి. ఈసందర్భంగా సిఐటియు వెంకటగిరి మండల జాయింట్ సెక్రెటరీ ఎన్.చిరంజీవి మాట్లాడుతూ రామారావుని బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలన్నీ పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బయ్య, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, రమణయ్య మాధురి, శుభ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంట బీమా నమోదు చేసుకోండి



ప్రజాశక్తి - రామచంద్రపురం : రైతులందరూ వ్యవసాయ పంటలకు పంట బీమా నమోదు చేసుకోవాలని పుత్తూరు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీదేవి సూచించారు. మంగళవారం మండలంలోని కుప్పం బాదూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పొలాలలో ఏ పంట వేసినా గ్రామ వ్యవసాయ సహాయకులచే పంట నమోదు చేసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. వేరుశనగ, వరి పంటలను పరిశీలించి రైతులకు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి మమత, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.